విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

ఆదివారం 29 సెప్టెంబరు 2024 8 పేజీలు

సొంతింటి కల నెరవేర్చుకోండి

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో గృహాలు నిర్మించుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.మన ఇళ్లు-మన గౌరవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మూలపాలెం లేఅవుట్ లో గృహ నిర్మాణ లబ్దిదారులకు అవగాహన సదస్సు శనివారం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న నేపథ్యంలో గృహ నిర్మాణ లబ్దిదారులకు అధికారులు అవగాహన కల్పించారు. గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 3,436 ఇళ్లు రూఫ్, లెంటిల్ స్థాయిలో ఉన్నాయని డిసెంబర్ 2024 చివరి నాటికి లబ్దిదారులు పూర్తి చేయాల న్నారు. అలాగే వివిధ దశలలో ఉన్న 18,526 ఇళ్లను మార్చి 2025 నాటికి పూర్తి చేయాలన్నారు. తదుపరి కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోతాయన్నారు.మార్చి 2025 తరువాత యూనిట్ ధర పెంచటం కానీ, బిల్లులు చెల్లించటం వంటివి కేంద్రం నుంచి నిలిచిపోతాయన్నారు.నిర్మాణంలో ఉన్న ప్రతి ఇంటికి లబ్దిదారుల అవసరము మేరకు స్వయం సహాయక సంఘాల ద్వారా అదనవు రుణం మంజూరు చేసి, ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవడానికి మిగతా 2లో ...

పార్టీ ప్రచారం - ఆందోళన పద్దతులు - మెళకువులపై ప్రసంగిస్తున్న డీవీవీఎస్ వర్మ

మతోన్మాదం - ఆర్ఎస్ఎస్ నిజస్వరూపం దాని వలన ప్రమాదం అనే అంశంపై ప్రసంగిస్తున్న డాక్టర్ క్షేత్రపాల్ రెడ్డి

పార్టీ బలోపేతానికి 2లో

శిక్షణా తరగతులు దోహదం

సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి ఎం.వెంకయ్య

కొండెక్కిన ఉల్లి ధర..3లో

చట్టబద్ధంగా నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ బదలాయింపు 8లో

ప్రజలకు చేరువయ్యేందుకే 'పల్లె నిద్ర'

అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ శాఖను ప్రజలకు చేరువచేసేందుకు ప్రారంభించిన పల్లె నిద్ర కార్యక్రమాన్ని పోలీస్ శాఖ సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు.పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో బసచేసి,ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వివరించి వాటి నుండి ఏవిధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో వివరించారు.స్థానికంగా ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకున్న,చోటుచేసుకొనే అవకాశం వున్న వాటి వివరాలు,చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ అమర్తలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవాడ గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గ్రామంలోని ప్రజలతో సమావేశమైయ్యారు. గ్రామంలో ప్రసిద్ధి చెందిన బాలకోటేశ్వరస్వామి దేవస్థానం ఉన్నందున చుట్టుపక్కల ప్రాంతాల నుండి స్వామిని దర్శించుకోవడానికి ప్రజలు వస్తుంటారన్నారు. వారిలో నేరాలకు పాల్పడాలనే ఉద్దేశంతో వచ్చేవారు మిగతా 2 లో ...

ఈవీఎం గోదాముల పరిశీలన

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శనివారం స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం.గోదాములను సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా వివిధ రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల షట్టర్లు తెరిచి అందులోని ఈవీఎంలను పరిశీలించారు. వాటి స్థితి గతులను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంగణంలో కల్పిస్తున్న భద్రతపై ఆరా తీశారు. సంబంధిత రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కాలేషా(టి.డి.పి.), జి.సత్యనారాయణ (బిజె.పి.), క్రాంతికుమార్ (వై.సి.పి.), రసూల్ (కాంగ్రెస్), జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

త్వరగా ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ :

భూముల ఫ్రీ హెూల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అంశం పై సి.సి.ఎల్.ఏ. జయలక్ష్మి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్రీ హోల్డింగ్‌కు సంబంధించి జిల్లాలోని పరిస్థితిని వివరించారు. పరిశీలన కోసం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

సొంతింటి కలను నెరవేర్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

సహకారము అందిస్తామన్నారు.లబ్ధిదారులకు మంజూరైన ప్రతి ఇంటిని మార్చి 2025 లోపుగా పూర్తి చేసుకోవాలని కోరారు.ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని, అలానే ప్రతి లేఅవుట్‌నకు ఒక లేఅవుట్ ప్రత్యేక అధికారిని,ప్రతి సచివాలయమునకు ఒక సచివాలయ ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేశామన్నారు. నియమితులైన ప్రత్యేక అధికారులు గృహ నిర్మాణములపై పర్యవేక్షిస్తారన్నారు.గృహ నిర్మాణాలకు కావలసిన సిమెంట్, ఇసుక, ఇనుము మొదలగు వాటిని లబ్ధిదారులకు అందుబాటులో ఉంచామన్నారు.బిల్లులు చెల్లించుటలో ఎలాంటి అలసత్వము లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సకాలములో బిల్లులు చెల్లింపులు జరుగుతాయన్నారు.మూలపాలెం లే అవుట్‌లో 1054 గృహాలను మంజూరు చేయగా ప్రస్తుతం 297 గృహాలను నిర్మించారన్నారు.మిగిలినవన్నీ పునాది,లెంటల్,రూఫ్ స్థాయిలో నిలిచాయన్నారు.వాటిని త్వరగా పూర్తి చేసుకోవాలని వారిలో స్ఫూర్తినింపారు.ఈ కార్యక్రమానికి గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రధాన అధికారి ప్రసాద్,బాపట్ల ఆర్.డి.వో. పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువయ్యేందుకే 'పల్లె నిద్ర'

కూడా ఉండవచ్చునన్నారు.కనుక ప్రజలు వీలైనంతవరకు తాము ఉండే నివాసాలు,వ్యాపార సముదాయాలు,కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.నేరాలను జరగకుండా కట్టడి చెయ్యడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటా యన్నారు.సీపీ కెమెరాలు ఉన్న ప్రదేశాలలో ఎవరైనా నేరం చేయాలంటే భయపడతార న్నారు.త్వరలో దసరాలో సెలవులు వస్తున్నాయి కనుక సెలవులకు విహారయాత్రలకు,బంధువుల

ఇళ్ళకు వెళ్లదలచినవారు తమ విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకోవాలన్నారు. బంగారు ఆభరణాలు, డబ్బులు ఇతర విలువైన వస్తువులు వీలైనంత వరకు బ్యాంక్ లాకర్లలలో,ఇతర సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరచుకోవాలని తెలిపారు.ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.సైబర్ నేరాల గురించి అవగాహన పెంచుకొని నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గ్రామంలో కొత్త వ్యక్తులు ఎవరైన సంచరిస్తున్న, నివాసం ఉంటున్న,అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకునే అవకాశం వున్న వెంటనే స్థానిక పోలీస్‌లకు (లేదా) 112, 100 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. అడిషనల్ ఎస్పీతో పాటు అమర్తలూరు ఎస్సై అమరవర్ధన్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

– బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని భవనంవారిపాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. డిఎస్పీతో పాటు బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ బి.హరికృష్ణ,చందోలు ఎస్సై స్వామిశ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

– రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబు, నగరం ఎస్సై భార్గవ్ ఇతర పోలీస్ సిబ్బందితో నగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.

– చీరాల డిఎస్పి పి.జగదీష్ నాయక్,అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్,చీరాల రూరల్ ఎస్సై శివ కుమార్ చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపాయపాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.

– ఏ.ఆర్ డి.ఎస్.పి ఎస్.చంద్రమోహన్, బాపట్ల రూరల్ సిఐ గంగాధర్ రావు స్థానిక స్టేషన్ సిబ్బంది బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్తాయిపాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ఎస్సై కే.మాధవరావు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : సైబర్ నేరాలు పట్ల ప్రజలు విద్యార్థులు,యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై కే మాధవరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని హాజీపురం, దొడ్డిచింతల, సీతారాంపురం, మరియు తదితర గ్రామాలలో సందర్శించి గ్రామస్తులతో దొంగతనాలు, సీసీ కెమెరాలు, ఏర్పాటు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజుకు రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారని అన్నారు. అలానే ఆన్ లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలు నమ్మరాదని అన్నారు.అలానే తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదన్నారు. అలానే బహుమతులు వచ్చాయని లాటరీ తగిలిందని లోన్లు ఇస్తామని ఆశ సూపి ఆన్ లైన్ ద్వారా డబ్బులు ఎర వేస్తారని అటువంటి వ్యక్తుల నుండి మెసేజ్ లకు స్పందించరాదన్నారు. అలానే సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. అలానే గ్రామంలో గొడవలు,అల్లర్లు, సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కే.మాధవరావు హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రం జాషువా పోరాటం స్ఫూర్తిదాయకం

కలెక్టర్ . ఏ. తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు: జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని గుర్రం జాషువా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ప్రకాశం భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఏ.ఆర్. దామోదర్ ఐపీఎస, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జాషువా విగ్రహానికి వారు పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంఘ సంస్కరణ కోసం సాహిత్యాన్ని ఆయుధంగా వాడుకొని జాషువా ఎన్నో గొప్ప రచనలు చేశారని కొనియాడారు. కవిగా, స్వాతంత్ర్య పోరాట యోధునిగా, సంఘ సంస్కర్తగా విశేష కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన జాషువాను స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కవిగా, మానవతావాదిగా సామాజిక అభ్యున్నతికి జాషువా చేసిన కృషి ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. వంటి సివిల్ సర్వీసులకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు కూడా జాషువా రచనలు పాఠ్యాంశాలుగా ఉన్నాయని, సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ కొనియాడారు.అనంతరం జరిగిన సభలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలుగు సాహిత్య రంగంపై గుర్రం జాషువా తనదైన ముద్ర వేశారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, డి.ఎం. హెచ్.ఓ .సురేష్ కుమార్, ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, గుర్రం జాషువా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య, కార్యదర్శి ఎండ్లూరి రవికుమార్, ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర కో-కన్వీనర్ పానుగంటి షాలేమురాజు, ప్రకాశం జిల్లా అద్యక్షులు రావినూతల కోటి, ఎం.ఎస్.పి.ఎస్. అద్యక్షులు కొమ్ము సుజన్, కవులు కత్తి కళ్యాణ్, గంగవరపు సునీత, సామాజిక ఉద్యమకారులు సుధాకర బాబు, అంగలకుర్తి ప్రసాద్, శ్రీరామ్ కౌచ్ సాగర్, నేదరపల్లి జయరాజు, రేనమాల మాధవ, శరత్, చంద్ర బోసు, గరటయ్యలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి శిక్షణా తరగతులు దోహదం

సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి ఎం.వెంకయ్య

విశాలాంధ్ర-పామూరు : జిల్లాలో సీపీఐ ఎదుగుదలకు ఈ శిక్షణ తరగతులు దోహద పడాలని సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి ఎం. వెంకయ్య అన్నారు. శనివారం స్థానిక నెల్లూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన డివి మనోహర్ బిల్డింగ్ (నీరుకట్టు మస్తానయ్య నగర్)లో జరుగుతున్న శిక్షణా తరగతులలో కమ్యూనిస్టు-చరిత్ర-నిర్మాణం అంశంపై వెంకయ్య ఉపన్యసించారు. పార్టీ నిర్మాణం గ్రామస్థాయి నుండి ముఖ్యమని, ప్రతి కార్యకర్త తెలుసుకున్నప్పుడే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారన్నారు. ప్రజా సంఘాలను పటిష్టపరిచి తద్వారా పార్టీని బలోపేతం చేసుకోవాలని సూచించారు. సీపీఐ అంటే శాస్త్రీయ విప్లవకర శ్రామిక పార్టీ అన్నారు. పార్టీ ప్రచారం-ఆందోళన-పద్ధతులు-మెలికవలు గురించి డివివిఎస్ వర్మ బోధించారు. పార్టీ నిర్మాణం యువకులను ఆకర్షింపజేసే విధముగా రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ చేపట్టే ఆందోళనలు కంటే ప్రచారం ముఖ్యమన్నారు. ప్రజలు లేకుండా ఉద్యమాలు చేస్తే ఫలితాలు ఉండమన్నారు. లక్ష్యము లేని కార్యకలాపాలు వృధా అన్నారు. ఆర్ఎస్ఎస్ నిజస్వరూపం-దానివల్ల ప్రమాదం అను అంశంపై డాక్టర్ క్షేత్ర పాల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఆర్ఎస్ఎస్ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, వివిధ మతాలు, భావాలు కలిగిన భారత దేశాన్ని హిందూ దేశం గా ఉండాలన్న లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్రలను కమ్యూనిస్టులుగా తిప్పి కొట్టవలసిన అవసరం ఉందన్నారు. మతం మత్తుమందు లాంటిదని ప్రగతిశీల భావాలను కూడా చంపేస్తుందన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల్లో చైతన్యం చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. భారతదేశ చరిత్ర సంస్కృతి-నిజమైన నాగరికత అంశంపై బిఎన్ సాగర్ ఉపన్యాసించారు. శిక్షణ తరగతులకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ శిక్షణ తరగతుల ఉద్దేశం గురించి వివరించారు.

ఏచూరి, నారాయణలకు ఘన నివాళి

విశాలాంధ్ర-మార్కాపురం : ఈటీవీ సీనియర్ జర్నలిస్టు టి.నారాయణ, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిల సంతాప సభ ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐవి సుబ్బారావు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో ఎంతో పేరు తెచ్చుకున్న నారాయణ పిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమని అన్నారు. నారాయణ కుటుంబానికి తమ యూనియన్ సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. ముందుగా సీతారాం ఏచూరి, నారాయణల చిత్ర పటానికి ఐవి సుబ్బారావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్‌వి రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయలకు,వార్త బ్రాంచి మేనేజర్ మూల అల్లూరి రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్ కె బాజీ వలి, కోశాధికారి డి.బాబి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె అన్ను, సీనియర్ పాత్రికేయులు ఎస్ కె మహబూబ్ బాషా, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నూకసానికి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు: 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ " చైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీని కలిసి నాయ కులు, కార్యకర్తలుశుభాకాంక్షలు తెలియజేశారు.

వెలిగొండ గురుకుల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని గార్లదిన్నె పంచాయితీలో గల వెలుగొండలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న, వై జస్వంత్, మనోహర్, అభిలాష్, నందివర్ధన్, యువతేజ, మహంత్‌లు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ మరియురగ్బీ పోటీలకు ఎంపికైనట్లు హాకీ అండర్ 14 17 విభాగంలో పి ఆదిత్య ,రంగశివ, సుఖాంత్ శివ చైతన్యలు జిల్లా స్థాయి జట్లు స్థానం పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. వీరు ఈనెల 27వ తేదీన కందుకూర్ లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయికి పోటీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా తర్ఫీదునిచ్చిన, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్కే ఖాదర్ బాషా ,పి ఈ టి చంద్రశేఖర్‌లను, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు అభినందించారు.

తాళ్లూరు తహసీల్దార్‌గా నాగలక్ష్మి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు తహసీల్దార్‌గా కె. నాగలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేయుచున్న పి.సింగారావును బాపట్ల జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో నెల్లూరు జిల్లానుండి తాళ్లూరు తహసీల్దార్‌గా కె.నాగల క్ష్మిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆమె తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా తహసీల్దార్ నాగలక్ష్మి మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంకు పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన పని లేదన్నారు. ఎవరైనా సిబ్బంది డబ్బులు అడిగితే నేరుగా తమ దృష్టికి తీసుక రావాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా పని చేయటం జరుగుతుందన్నారు. ప్రజల రెవెన్యూ సంబంధ సమస్యలు ఉంటే కార్యాలయంకు వచ్చి పనులు చేయించుకోవాన్నారు. కార్యాలయ సిబ్బంది తహసీల్దార్‌కు బొకే అందజేసి అభినందనలు తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ ఇమ్మానియేల్ సిబ్బంది అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

పేదల ఇంటి కల నెరవేరుస్తా

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : నియోజకవర్గంలో ప్రతి పేదవాడి సొంతింటి కల మన ప్రభుత్వం తీరుస్తుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పోతవరం గ్రామంలో నిర్వహించిన మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉద్దేశించి డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ప్రచార ఆర్భాటం తప్ప పేద ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. అందుకే ప్రతి పేదవాని ఇంటి కల నెరవేరాలన్న మన కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కసరత్తు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి, మీకున్న ఇబ్బందులను గుర్తించి ఇళ్ల నిర్మాణానికి అడ్డంకులను తొలగించి ముందుకు వెళ్లాలన్న లక్ష్యంతో మేము ఒక ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇల్లు నిర్మించుకునేవారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 2025 గడువు లోపు ప్రతి పేదవారు మంజూరైన ఇంటిని పూర్తి చేసి ప్రభుత్వం ఇచ్చే రాయితీ రుణాన్ని అందుకోవాలని కోరారు. ఏదైనా అధికారుల నుండి కానీ, ఇళ్ల నిర్మాణానికి అవరోధాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. అధికారులు కూడా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారుల పట్ల కొంత సానుకూలంగా వ్యవహరించి, మన ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇంటి కల నెరవేర్చేందుకు సహకరించాలని కోరారు. వంద రోజుల్లో మన కూటమి ప్రభుత్వం అనేక అద్భుతాలను ప్రజలకు అందించిందని ఆమె వివరించారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి పేద ప్రజల కోసం నిరంతరం తపిస్తూ వరద బీభత్సంలో పేదలను ఆదుకునేందుకు ఎలా కృషి చేశారో మీరందరూ చూశారన్నారు. మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతి ఒక్క పేదవాని ఇంటిలో వెలుగులు నింపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె కోరారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వంద రోజుల్లో చేసిన కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా అందరం కలిసికట్టుగా ప్రచారం చేయాల్సిన బాధ్యత ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, హౌసింగ్ డిఇ, ఎఈ, పోతవరం గ్రామ వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తిరుమల లడ్డు పవిత్రతను కాపాడాలి

ఉల్లగలులో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉల్లగలులో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైయస్సార్ సిపి నాయకులు తిరుమల లడ్డు పవిత్రతను కాపాడాలని కోరుతూ శనివారం టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో ప్రఖ్యాతిగాంచిన ఉల్లగల్లు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఆలయంవద్ద చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ మండల కన్వీనర్ సూది దేవర అంజయ్య, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మానంద రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు చింతా శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ గుణపాటి వెంకటేశ్వర రెడ్డి, వంగల శ్రీనివాసరెడ్డి, పసుపుగళ్ళు ఉపసర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, చాగం రెడ్డి కొండారెడ్డి, గొంది వెంకట అప్పారెడ్డి, నిడమానూరు చెంచయ్య, గజ్జల రామ ముసలరెడ్డి, తూము రాఘవరెడ్డి, అన్నపురెడ్డి బిక్షాల్ రెడ్డి, బచ్చు ఏడుకొండలురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో....

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : తిరుమల లడ్డు ప్రసాద విషయంలో చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని కోరుతూ దోర్నాలలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శనివారం వైసీపీ నాయ కులు పూజ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ ఆదేశాలతో దోర్నాల మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక.నరసింహ స్వామి ఆల యంలో పూజలు నిర్వహించారు. పార్టీ అధిష్టానం మేరకు ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండలంలోని వైసిపీ నాయకులు మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో, మరియు ఎంపీపీ భర్త గుమ్మ పద్మజా యల్లేష్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లింగారెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి, జోగి వెంకట్ నారాయణ, ఎంపీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి, కిక్కురి నారాయణరెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు తాము వేసిన పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఆత్మ డిపిఓ సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని చింతలపూడి గ్రామంలో శనివారం వ్యవసాయ శాఖ మరియు జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్కే వి వై రాష్ట్ర రాఫ్టార్ పథకం కింద మిరప, కంది ,మొక్కజొన్న, వరి వేసిన పొలాలను జిల్లా ఆత్మ డిపిఓ, కె వి కె దర్శి కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, జిల్లా వనరుల కేంద్రం రామ్మోహన్ రావు, ఏవో శేషమ్మ సందర్శించి ఆయా పంటల్లో ప్రస్తుతం పాటించవలసిన యాజమాన్య పద్ధతులగురించి వివరించారు. గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారూఖ్, డి ఆర్ సి ఏ ఓ శేషమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సమాచారం అందించడం జరుగుతుందన్నారు. ఎంపీఈవో అబ్దుల్ రజాక్, నరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

కృష్ణాపురం మెటల్‌రోడ్డును తారు రోడ్డుగా నిర్మించాలి

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని సోమిదేవిపల్లె పంచాయతీ పరిధిలోని సంగపేట గ్రామం హద్దు వరకు తార్ రోడ్డు ఉన్నది హద్దు నుండి జగ్గంపల్లి కృష్ణాపురం వరకు కిలోమీటర్ దూరంలో మెటల్ రోడ్డు ఉన్నది దాని తారు రోడ్డు వేయాలని రీడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ మరియు పారా లీగల్ వాలంటరీ కత్తి అనోజీరావు అన్నారు గతంలో ఎమ్మెల్యేగా ఉన్న అశోక్ రెడ్డి సోమిదేవి పల్లె నుండి సంగపేట హద్దు వరకు తారు రోడ్డు వేయడం జరిగింది ఆయన పుణ్యమే ఈరోజు బడి పిల్లల బస్సు మరియు గవర్నమెంట్ బస్సులు తిరుగుతున్నవి కంభం పట్టణానికి వెళ్లడానికి ఈ మార్గం ఉపయోగపడుతుంది అంతేగాక రంగారెడ్డి పల్లె సత్య వోలు మేడవారిపల్లె రామాపురం సోమిదేవపల్లె సంగం పేట శీలం వెంకటరెడ్డి పల్లె పాలక వీడు గ్రామాల ప్రజలు ప్రయాణానికి సులువుగా ఉంటుందని తెలిపారు సంగపేట నుండి జగ్గం బోట్ల కృష్ణాపురం వయా కంభం వరకు కేవలం 11 కిలోమీటర్లు దూరం మాత్రం ఉందని సంగపే ట హద్దు నుండి జగ్గం బోట్ల కృష్ణాపురం వరకు మెటల్ రోడ్డు ఉన్నది. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి సంఘపేట హద్దు నుండి జగ్గం బోట్ల కృష్ణాపురం వరకు తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారన్నారు.

జగన్‌పై చంద్రబాబు దుష్ప్రచారం తగదు

విశాలాంధ్ర-దర్శి : తిరుపతి లడ్డు ప్రసాదం పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ పై దుష్ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోశనివారం దర్శి మండలం చలివేంద్రం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి గుడిలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పూజ నిర్వహించి చంద్రబాబు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు చాలా పవిత్రమైందని ప్రజలు సమస్యలు పరిష్క రించమని అడుగుతున్నారనే చంద్రబాబు డైవర్ట్ చేయడం కోసం తిరుమల లడ్డు వ్యవహారాన్ని తెరమీద తెచ్చారని అన్నారు . ఈ కార్యక్రమంలో దర్శి మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుమ్మెత అంజిరెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షులు కేసరి రాంభూపాల్ రెడ్డి వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు బండి గోపాల్ రెడ్డి కౌన్సిలర్ లు మేడగం మోహన్ రెడ్డి ,బాబు, మో హన్ బాబు మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి సర్పంచులు రాము, శ్రీను ,విజయ్ మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం ,ఇరుగుల శ్రీనివాస రెడ్డి ,కొల్లా భాస్కర్,పానుగంటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జాషువాకి ఘన నివాళి

విశాలాంధ్ర-దర్శి : నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువాకు ఘనంగా నివాళు లర్పించారు. రాష్ట్ర దళితసేన, ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో రాష్ట్ర దళితసేన, ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్, సంఘాల ఆధ్వర్యంలో నవయుగకవి చక్రవర్తి కవికోకిల మహాకవి గుర్రం జాషువా129వ జయంతి సభ రాష్ట్రదళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వైద్య నిపుణులు వై వి రెడ్డి, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. అన్నవరపు వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గొళ్ళపాటి మార్కు, దంతులూరు కోటేష్, మరిబాబు, కేసనపల్లి మార్కు, గోపాలుని సుబ్రహ్మణ్యం,అనపర్తి ఆదాము పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి ఒక్కరూ తమ ఆత్మ గౌరవంతో జీవించడానికి సొంతగృహం ఎంతో అవసరమైందని మండల ప్రత్యేక అధికారి ఎంవి రమణ అన్నారు. మండలంలోని తమ్మలూరు గ్రామంలో శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం ఎంపీడీవో ఆర్ జనార్ధన్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇప్పటికే ఇల్లు మంజూరై,ఇల్లు కట్టుకోనున్న లబ్ధిదారులకు పిఎంఏవై1.0 మార్చి 25 తో ముగుస్తున్నదని తెలిపారు లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రభుత్వ నిధులు పొందాలని కోరారు. మార్చి 2025 తరువాత గృహ నిర్మాణం పూర్తయిన సరే ఎటువంటి ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. హౌసింగ్ ఏఈ సిహెచ్ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి కోట సురేష్ రెడ్డి, గొర్రె రాముడులు పాల్గొన్నారు.

లివర్ వ్యాధి బాధితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సింగరాయకొండ : లివర్ సంబంధిత వ్యాధితోత బాధపడుతున్న సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్మికుడు బాపట్ల మధుకు వైద్య ఖర్చుల నిమిత్తం సింగరాయకొండ అప్డేట్స్ వారు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తమ ఇంటికి వెళ్లి అందజేశారు. మరింత సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని బరోసా కల్పించారు. కార్యక్రమంలో అప్డేట్స్ సభ్యులు చెన్నంశెట్టి సాయి మనోజ్ మరియు షేక్ రంతుల్ల ఉన్నారు.

మండల స్థాయి వ్యాసరచన,వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-కంభం : రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన స్వర్ణాంధ్రఏ2047 కార్యక్రమంలో అందరూ భాగస్వాములై మనవంతు సహకారాన్ని అందించాలని కంభం మండల విద్యాశాఖాధికారులు బి.మాల్యాద్రి, కె.శర్వాణి తెలిపారు.శనివారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర - 2047 మండల స్థాయి వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు.

పాఠశాల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో రాణించిన విద్యార్థులకు మండల స్థాయిలో,మండల స్థాయిలో విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళికలపై ప్రజల భాగస్వామ్యం మరియు అభిప్రాయాల సేకరణ పారదర్శక పాలనకు ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎన్.కేశవ,సిఆర్పీలు పాల్గొన్నారు.

పేదల ఇంటి కల నెరవేరుస్తా

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : నియోజకవర్గంలో ప్రతి పేదవాడి సొంటింటి కల మన ప్రభుత్వం తీరుస్తుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పోతవరం గ్రామంలో నిర్వహించిన మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉద్దేశించి డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ప్రచార ఆర్భాటం తప్ప పేద ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. అందుకే ప్రతి పేదవాని ఇంటి కల నెరవేరాలన్న మన కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కసరత్తు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి, మీకున్న ఇబ్బందులను గుర్తించి ఇళ్ల నిర్మాణానికి అడ్డంకులను తొలగించి ముందుకు వెళ్లాలన్న లక్ష్యంతో మేము ఒక ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇల్లు నిర్మించుకునేవారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 2025 గడువు లోపు ప్రతి పేదవారు మంజూరైన ఇంటిని పూర్తి చేసి ప్రభుత్వం ఇచ్చే రాయితీ రుణాన్ని అందుకోవాలని కోరారు. ఏదైనా అధికారుల నుండి కానీ, ఇళ్ల నిర్మాణానికి అవరోధాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. అధికారులు కూడా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారుల పట్ల కొంత సానుకూలంగా వ్యవహరించి, మన ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇంటి కల నెరవేర్చేందుకు సహకరించాలని కోరారు. వంద రోజుల్లో మన కూటమి ప్రభుత్వం అనేక అద్భుతాలను ప్రజలకు అందించిందని

ఆమె వివరించారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి పేద ప్రజల కోసం నిరంతరం తపిస్తూ వరద బీభత్సంలో పేదలను ఆదుకునేందుకు ఎలా కృషి చేశారో మీరందరూ చూశారన్నారు. మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతి ఒక్క పేదవాని ఇంటిలో వెలుగులు నింపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె కోరారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వంద రోజుల్లో చేసిన కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా అందరం కలిసికట్టుగా ప్రచారం చేయాల్సిన బాధ్యత ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, హౌసింగ్ డిఇ, ఏఈ, పోతవరం గ్రామ వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తిరుమల లడ్డు పవిత్రతను కాపాడాలి

ఉల్లగలులో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉల్లగలులో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైయస్సార్ సిపి నాయకులు తిరుమల లడ్డు పవిత్రతను కాపాడాలని కోరుతూ శనివారం టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో ప్రఖ్యాతిగాంచిన ఉల్లగల్లు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ఆలయంవద్ద చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ మండల కన్వీనర్ సూది దేవర అంజయ్య, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మానంద రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు చింతా శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ గుణపాటి వెంకటేశ్వర రెడ్డి, వంగల శ్రీనివాసరెడ్డి, పసుపుగళ్ళు ఉపసర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, చాగం రెడ్డి కొండారెడ్డి, గొంది వెంకట అప్పారెడ్డి, నిడమానూరు చెంచయ్య, గజ్జల రామ ముసలరెడ్డి, తూము రాఘవరెడ్డి, అన్నపురెడ్డి బిక్షాల్ రెడ్డి, బచ్చు ఏడుకొండలురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో....

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : తిరుమల లడ్డు ప్రసాద విషయంలో చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని కోరుతూ దోర్నాలలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శనివారం వైసీపీ నాయ కులు పూజ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ ఆదేశాలతో దోర్నాల మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక.నరసింహ స్వామి ఆల యంలో పూజలు నిర్వహించారు. పార్టీ అధిష్టానం మేరకు ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండలంలోని వైసీపీ నాయకులు మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో, మరియు ఎంపీపీ భర్త గుమ్మ పద్మజా యల్లేష్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లింగారెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి, జోగి వెంకట్ నారాయణ, ఎంపీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి, కిక్కురి నారాయణరెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు తాము వేసిన పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఆత్మ డిపిడి సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని చింతలపూడి గ్రామంలో శనివారం వ్యవసాయ శాఖ మరియు జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్కే వి వై రాష్ట్ర రాఫ్తార్ పథకం కింద మిరప, కంది ,మొక్కజొన్న, వరి వేసిన పొలాలను జిల్లా ఆత్మ డిపిడి, కె వి కె దర్శి కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, జిల్లా వనరుల కేంద్రం రామ్మోహన్ రావు, ఏవో శేషమ్మ సందర్శించి ఆయా పంటల్లో ప్రస్తుతం పాటించవలసిన యాజమాన్య పద్ధతులగురించి వివరించారు. గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారూఖ్, డి ఆర్ సి ఏ ఓ శేషమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక మాచారం అందించడం జరుగుతుందన్నారు. ఎంపీఈవో అబ్దుల్ రజాక్, నరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి ఒక్కరూ తమ ఆత్మ గౌరవంతో జీవించడానికి సొంతగృహం ఎంతో అవసరమైందని మండల ప్రత్యేక అధికారి ఎంవి రమణ అన్నారు. మండలంలోని తమ్మలూరు గ్రామంలో శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం ఎంపీడీవో ఆర్ జనార్ధన్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇప్పటికే ఇల్లు మంజూరై,ఇల్లు కట్టుకోనున్న లబ్ధిదారులకు పిఎంఎవై1.0 మార్చి 25 తో ముగుస్తున్నదని తెలిపారు లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రభుత్వ నిధులు పొందాలని కోరారు. మార్చి 2025 తరువాత గృహ నిర్మాణం పూర్తయిన సరే ఎటువంటి ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. హౌసింగ్ ఏఈ సిహెచ్ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి కోట సురేష్ రెడ్డి, గొర్రె రాముడులు పాల్గొన్నారు.

కృష్ణాపురం మెటల్‌రోడ్డును తారు రోడ్డుగా నిర్మించాలి

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని సోమిదేవిపల్లె పంచాయతీ పరిధిలోని సంగపేట గ్రామం హద్దు వరకు తార్ రోడ్డు ఉన్నది హద్దు నుండి జగ్గంపట్ల కృష్ణాపురం వరకు కిలోమీటర్ దూరంలో మెటల్ రోడ్డు ఉన్నది దాని తారు రోడ్డు వేయాలని రీడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ మరియు పారా లీగల్ వాలంటరీ కత్తి అనోజీరావు అన్నారు గతంలో ఎమ్మెల్యేగా ఉన్న అశోక్ రెడ్డి సోమిదేవి పల్లె నుండి సంగపేట హద్దు వరకు తారు రోడ్డు వేయడం జరిగింది ఆయన పుణ్యమే ఈరోజు బడి పిల్లల బస్సు మరియు గవర్నమెంట్ బస్సులు తిరుగుచున్నవి కంభం పట్టణానికి వెళ్లడానికి ఈ మార్గం ఉపయోగపడుతుంది అంతేగాక రంగారెడ్డి పల్లె సత్య వోలు మేడవారిపల్లె రామాపురం సోమిదేవపల్లె సంగం పేట శీలం వెంకటరెడ్డి పల్లె పాలక వీడు గ్రామాల ప్రజలు ప్రయాణానికి సులువుగా ఉంటుందని తెలిపారు సంగపేట నుండి

జగ్గం బోట్ల కృష్ణాపురం వయా కంభం వరకు కేవలం 11 కిలోమీటర్లు దూరం మాత్రం ఉందని సంగపే ట హద్దు నుండి జగ్గం బోట్ల కృష్ణాపురం వరకు మెటల్ రోడ్డు ఉన్నది. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి సంఘపేట హద్దు నుండి జగ్గం బోట్ల కృష్ణాపురం వరకు తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారన్నారు.

జగన్‌పై చంద్రబాబు దుష్ప్రచారం తగదు

విశాలాంధ్ర-దర్శి : తిరుపతి లడ్డు ప్రసాదం పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ పై దుష్ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోశనివారం దర్శి మండలం చలివేంద్రం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి గుడిలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పూజ నిర్వహించి చంద్రబాబు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు చాలా పవిత్రమైందని ప్రజలు సమస్యలు పరిష్క రించమని అడుగుతున్నారనే చంద్రబాబు డైవర్ట్ చేయడం కోసం తిరుమల లడ్డు వ్యవహారాన్ని తెరమీద తెచ్చారని అన్నారు . ఈ కార్యక్రమంలో దర్శి మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుమ్మెత అంజిరెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షులు కేసరి రాంభూపాల్ రెడ్డి వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు బండి గోపాల్ రెడ్డి కౌన్సిలర్ లు మేడగం మోహన్ రెడ్డి ,బాబు, మో హన్ బాబు మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి సర్పంచులు రాము, శ్రీను ,విజయ్ మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం ,ఇరుగుల శ్రీనివాస రెడ్డి ,కొల్లా భాస్కర్,పానుగంటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

లివర్ వ్యాధి బాధితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సింగరాయకొండ : లివర్ సంబంధిత వ్యాధితోత బాధపడుతున్న సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్మికుడు బాపట్ల మధుకు వైద్య ఖర్చుల నిమిత్తం సింగరాయకొండ అప్డేట్స్ వారు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తమ ఇంటికి వెళ్లి అందజేశారు. మరింత సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అప్డేట్స్ సభ్యులు చెన్నంశెట్టి సాయి మనోజ్ మరియు షేక్ రంతుళ్ల ఉన్నారు.

జాషువాకి ఘన నివాళి

విశాలాంధ్ర-దర్శి : నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువాకు ఘనంగా నివాళు లర్పించారు. రాష్ట్ర దళితసేన, ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణ లో రాష్ట్ర దళితసేన, ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్, సంఘాల ఆధ్వర్యంలో నవయుగకవి చక్రవర్తి కవికోకిల మహాకవి గుర్రం జాషువా129వ జయంతి సభ రాష్ట్రదళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వైద్య నిపుణులు వై వి రెడ్డి, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, అన్నవరపు వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గొళ్ళపాటి మార్కు, దంతులూరు కోటేష్, మరిబాబు, కేసనపల్లి మార్కు, గోపాలుని సుబ్రహ్మణ్యం,అనపర్తి ఆదాము పాల్గొన్నారు.

మండల స్థాయి వ్యాసరచన,వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-కంభం : రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన స్వర్ణాంధ్రఏ2047 కార్యక్రమంలో అందరూ భాగస్వాములై మనవంతు సహకారాన్ని అందించాలని కంభం మండల విద్యాశాఖాధికారులు బి.మాలాద్రి, కె.శర్వాణి తెలిపారు. శనివారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర - 2047 మండల స్థాయి వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు.

పాఠశాల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో రాణించిన విద్యార్థులకు మండల స్థాయిలో,మండల స్థాయిలో విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళికలపై ప్రజల భాగస్వామ్యం మరియు అభిప్రాయాల సేకరణ పారదర్శక పాలనకు ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎన్.కేశవ,సీఆర్పీలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఘనంగా గుర్రంజాషువా జయంతి

విశాలాంధ్ర - రేపల్లె : సమాజంలో మూఢ నమ్మకాలపై తిరుగుబాటు చేసిన మహాకవి నవయుగ వైతాళికుడు గుర్రం జాషువా అని ప్రముఖ బౌద్ధ రచయిత గుర్రం జాషువా అవార్డు గ్రహీత డాక్టర్ బుర్రా గోవర్ధన్ అన్నారు.మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని విశాఖ జూనియర్ కాలేజీలో శనివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాజీ ఎంపీపీ చందోలు దేవదాసు కుమారుడు నాగమల్లేశ్వరరావు జమైకా వారి సహకారంతో ఏర్పాటు చేసిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగా జాషువా సేవ లను స్మరించుకుంటూ సమావేశం జరిగింది. సమావే శానికి ఉపాధ్యాయుడు చిలక సుధాకర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బొర్రా గోవర్ధన్ మాట్లాడుతూ జాషువా రచనలు సాహిత్యం ప్రతి ఒక్కరు చదవవలసిందేనని సామాజిక స్పృహను చైతన్యపరిచే విధంగా ఉంటాయన్నారు.జాషువా పద్య రచనలు గిట్టని గబ్బిలం పిరదౌసి కాంది సీకులు ముంతాజ్ మహల్ క్రీస్తు చరిత్ర మరెన్నో పుస్తకాలు గ్రంథాలు,ఖండకావ్యాలు రచించి సన్మా నాలు సత్కారాలు అందుకున్న మహాకవి జాషువా అని జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. మహాకవి జాషువా నిస్మరించు కుంటూ పలు రచయితలు వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి ఘన సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తెలుగు అధ్యాపకులు సాహితీ వాచస్పతి మొవ్వా వృషాధిపతి రిటైర్డ్ ఎంఈఓ భూపతి ధర్మారావు,పావులూరి శివశంకర ప్రసాద్, చందోలు వెంకటేశ్వర్లు,టీచర్ రవి కుమార్ టీచర్ డి.భాస్కరరావు,కార్యక్రమ నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ జూలకంటి బుజ్జి బాబు, ఉపాధ్యాయుడు గుంటూరు రెడ్డియ్య, ఆహ్వాన కమిటీ సభ్యులు ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ సమైక్య రేపల్లె తాలూకా ప్రతినిధులు సిహెచ్ నాగమ ల్లేశ్వరరావు, వాగోలు బాబురావు పాల్గొన్నారు.

గృహ నిర్మాణంపై అవగాహన

విశాలాంధ్ర-పర్చూరు: గృహ నిర్మాణంపై అవగాహన ఉండాలని ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్ లబ్ధిదారులకు సూచిం చారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణంలో తక్కువ ఖర్చుతో సాంకేతికపై తెలిపారు. ఇంటి నిర్మాణాలు 2025 మార్చి నాటికి పూర్తిచేయాలని తెలిపారు. స్వయం సహాయక గ్రూపుల నుండి అదనంగా రూ.35 వేలు రుణంగా మంజూరు చేస్తారని తెలిపారు.ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ ప్రాంత గృహ నిర్మాణాలకు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. సమావేశంలో కార్యదర్శి షేక్ గౌస్ మొహిద్దీన్ ఆలీ, సర్పంచ్ మల్లా అంజమ్మ, సచివాలయ ఉద్యోగులు, హౌసింగ్ సిబ్బంది ఉన్నారు.

రైతుల ఖాతాలో పంట నష్టపరిహారం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం నష్టపరిహారం ఏర్పాటు చేసిందని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నష్ట పోయిన రైతుల జాబితాను యథాతథంగా ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని అయితే మండల పరిధిలోని 67 మంది రైతుల బ్యాంకు ఖాతాలు వాడకంలో లేకపోవడం వలన వారికి నష్టపరిహారం పడలేద న్నారు. 125 మంది రైతులు తమ ఎకౌంటును ఆధార్‌తో లింక్ చేయక పోవడంతో వారికి నష్టపరిహారం అందలేన్నారు. ఈ రైతులు అందరూ ఆయా గ్రామాల వ్యవసాయ సహాయ కులను కలిసి ఖాతాను పునరుద్ధ రించు కోవడం లేదా కొత్త ఖాతాను తెలుసు కోవడం చేయాలన్నారు. అలాగే ఆధార్‌తో లింకు కానీ రైతులు వెంటనే ఆధార్ లింక్ చేయించుకోవాలని అప్పుడు ప్రభుత్వం అందించే నష్టపరిహారం అందుతుందన్నారు.

ముగిసిన నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు

విశాలాంధ్ర - బాపట్ల : 68వ స్కూల్ గేమ్స్ నియోజకవర్గ స్థాయి ఎంపికలు కబడీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగాలలో అండర్ 14,17 బాల బాలిక విభాగంలో శనివారం మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించారు. బాపట్ల, కర్లపాలెం,పిట్టలవానిపాలెం మండలాల నుంచి సుమారు 500 మంది క్రీడాకారులు వివిధ విభాగాలలో పాల్గొన్నారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి కె. నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ పాల్గొని క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ ఆటలు కూడా పిల్లలకు అవసరం శారీరకంగా మానసికంగా ఎదగాలంటే ఆటలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. గెలుపు ఓటమిలో కాకుండా ఆటలలో పాల్గొనటమే ముఖ్యం అన్నారు.ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఆటలో పాల్గొని శారీరక దారుఢ్యాన్ని మానసిక ఆరోగ్య కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని రాజేశ్వరి, మండల విద్యాశాఖ అధికా రులు, నిరంజన్,ప్రసాద్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎస్.కె. కరిముల్లా, బాపట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ కత్తి శ్రీనివాసరావు, మండల కోఆర్డినేటర్లు రాం బాబు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాయామంతో గుండె జబ్బులు దూరం

విశాలాంధ్ర - చీరాల : ప్రతి రోజూ ముప్పైనిమిషాల వ్యాయామంతో గుండె సంబంధిత వ్యాధులు దూరంగా వుంటాయని ప్రముఖ గుండె వైద్య నిపుణులు ప్రేమ హాస్పటల్ అధినేత ఇస్సర్ల బాబురావు అన్నారు.శనివారం ప్రపంచ గుండె వ్యాధుల దినోత్సవం సందర్భంగా గుండె జబ్బులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ గుండె వ్యాధులు దూరంగా వుండాలంటే ప్రతి మనిషి కనీసం ముప్పై నిమిషాలు వ్యాయామం చెయాల న్నారు. వ్యాయామంతో షుగర్,బిపి,కొలెస్ట్రాల్ వంటివి కంట్రోల్‌లో వుంటా యని మద్యపానం, ధూమపానం ఖైనీ గుట్కాల వంటి చెడు అలవాట్లు మానుకోవాలని సూచించారు. గతంలో కరోనా వచ్చిన వారు నిరంతరం జాగ్రత్తలు తీసుకుంటూ వుండాలని పై సూచనలు పాటించిన వారికి గుండె సంబంధిత వ్యాధులు దరి చేరవన్నారు.

టిడిసీ కార్పొరేషన్ డైర్మన్ నూకసానికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-తాళ్లూరు : టూరిజం డవలప్ మెంట్ కార్పొరేషన్ (టిడిసీ) చైర్మన్‌గా ఎన్నికైన టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు నూకసాని బాలాజికి తాళ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అభిమానులు పూల మాలలువ వేసి బొకేలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ పెద కాలేషా వలి (బడే), అధిక సంఖ్యలో వెళ్లి అభినందనలు తెలిపారు.

సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

- జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య

విశాలాంధ్ర - నిజాంపట్నం : పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు.మండలంలోని అమ దాలపల్లి సచివాలయంలో శనివారం నిర్వహించిన మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని దానిలో భాగంగా రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇల్లు లేకుండా ఉండకూడదనే ఆశయ ంతో ఇల్లు లేని పేదలందరికీ పీఎంఏవై పథకం కింద ఇల్లు నిర్మించుకునేం దుకు సహకారం అందిస్తుందన్నారు.ఈ పథకం కింద ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం రూ. 1.80 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో విడతల వారీగా జమ చేస్తుందన్నారు.కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, సర్పంచ్ నర్రా వెంకమ్మ కృష్ణ, టీడీపీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కూచనపూడిలో గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర - రేపల్లె : నవయుగ కవి చక్రవర్తి, మహాకవి గుర్రం జాషువా పద్య సాహిత్యం నేటి తరానికి మార్గదర్శి అని ఎమ్మార్పీఎస్ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి, ఆలూరి నారాయణ అన్నారు. నియోజకవర్గంలోని కూచినపూడిలో శని వారం గుర్రం జాషువా129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కూచినపూడి పంచాయతీ ఆర్టిసి బస్సు షెల్టర్‌లో ఎమ్మార్పీ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆలూరి నారాయణ ఆధ్వర్యంలో గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, బేతపూడి రామారావు, చింతల చలపతి, నల్లపాటి రామకృష్ణ ప్రసాద్, నలపాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొప్పెరపాడు,ఎస్ఎల్ గుడిపాడు గ్రామములో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు శరవేగంగా చేస్తున్నారు.మురుగు కాలవలో పూడికతీత,రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లకంపను తొలగించి, రోడ్డు పక్కనే ఉన్న వ్యర్థాలను తొలగించారు. రోడ్లపై చెత్త కుప్పలు వేసిన ఎక్కడపడితే అక్కడ చెత్త పారబోసిన వారిపే చర్యలు తీసుకుంటామని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి హెచ్చరించారు.

సబ్ రిజిస్ట్రార్‌గా కిషోర్ కుమార్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె సబ్ రిజిస్ట్రార్‌గా బి కిషోర్ కుమార్ శనివారం రేపల్లె సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.కొల్లిపర నుండి సాధారణ బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు కిషోర్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు సీనియర్ అసిస్టెంట్ రవీంద్ర స్టార్ విధులు నిర్వహించారు. ఇకపై పూర్తి సబ్ రిజిస్టర్‌గా రిజిస్ట్రేషన్లు,మ్యారేజ్ సర్టిఫికెట్లు, సంబంధిత కార్యకలాపాలు వహించనున్నట్లు సబ్ రిజిస్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా స్టాంపువెండర్లు, కార్యాలయ సిబ్బంది కిషోర్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా పూల బొక్కేలతో అభినందించి స్వాగతం పలికారు.

మార్చి లోపు గృహ నిర్మాణం పూర్తి చేయాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రభుత్వ గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఎంపిక కాబడి వివిధ దశల్లో నిలిచి ఉన్న గృహ నిర్మాణా లను 2025 మార్చి నెలకల్లా పూర్తి చేయాలని చీరాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.నేతాజీ అన్నారు.మండలంలోని చీరాల నగర్‌లో నిర్మాణంలో ఉన్న లే అవుట్‌లో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కౌతరపు జనార్దన్ రావు మాట్లాడుతూ గృహ నిర్మాణానికి అవసరమైన అన్ని సూచనలు,సలహాలు అధికారులు అందిస్తారన్నారు.ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.నిర్మాణానికి అవసరమైన స్టీల్,సిమెంటు కోసం అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.గోపీకృష్ణ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు,ఇంజినీరింగ్ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పర్చూరు: తిరుమల పవిత్రను కాపాడా లంటు వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం వైసీపీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దానిని నుండి విముక్తికి లడ్డు వ్యవహారం తెరపైకి తెచ్చిందని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రావువారి వెంకట శివప్రసాద్, వైసీపీ నాయకులు కోట శ్రీనివాసరావు, గాజుల రమేష్, ఒగ్గిశెట్టి ప్రసాద్, తులసి శివనాగేశ్వరరావు, బోగాది రవిచంద్ ఉన్నారు.

పాపయ్యకు నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డు

విశాలాంధ్ర - యద్దనపూడి : కరుణ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు మండలంలోని జాగర్లమూడి గ్రామానికి చెందిన,తమ్ములూరి పాపయ్య,జయ జయ సాయి ట్రస్ట్ చిలకలూరిపేట వారిచే నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డు దక్కించుకున్నారు. చిలకలూరిపేట స్థానిక సుబ్బయ్య తోటలో గల జయ జయ సాయి మందిరం దగ్గర జరిగిన అవార్డు ఫంక్షన్ కార్యక్రమంలో పాపయ్యను సన్మానించి అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక చిలకలూరిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారం భించారు.కార్యక్రమంలో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజీ, బెనారస్, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు భక్తుల సంజీవరాయుడు మున్నంగి నాగిరెడ్డి ఆపద్బాంధవ అమ్మవాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పాపయ్యను సన్మానించి అవార్డును బహుకరించిన జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వర్ణాంధ్ర-2047 అంశంపై జిల్లా స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం విభాగాల్లో పోటీలు

విశాలాంధ్ర - బాపట్ల : వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర - 2047 అనే అంశంపై బాపట్ల జిల్లా స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం,చర్చ విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలు బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు.మండల స్థాయిలో ఆయా అంశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు ఈ పోటీలకు హాజరైయ్యారు.వ్యాసరచన పోటీలలో నగరం మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ ఉల్లిపాలెంకు చెందిన కే.లక్ష్మీ సింధూర ప్రథమ స్థానాన్ని,ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బాపట్లకు చెందిన ఎస్ కే.జహారా ద్వితీయ స్థానాన్ని జె.పంగులూరు మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ బూధవాడకు చెందిన ఎస్ కే సమీరా, తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.వక్తృత్వ పోటీలో నగరం మండలం జడ్.పి.హెచ్. ఎస్ ఉల్లిపాలెంకు చెందిన జి.కవిత ప్రథమ స్థానాన్ని భట్టిప్రోలు మండలం విపి అండ్ జీఎస్ఎం హైస్కూల్ సూరేపల్లికు చెందిన ఎస్.నవ్య ద్వితీయ స్థానాన్ని చీరాల మండలం జడ్.పి.హెచ్.ఎస్ ఈపురుపాలెంకు చెందిన కే.తేజశ్రీ తృతీయ స్థానాన్ని పొందింది. కార్యక్రమానికి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కే.శ్రీనివాసరావు,జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణ రావు, బాపట్ల ఉప విద్యాశాఖ అధికారి జి.వెంకటేశ్వర్లు,బాపట్ల మండల విద్యా శాఖ అధికారులు ఎస్.నిరంజన్, డి.ప్రసాదరావు పాల్గొన్నారు. జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ ఈ పోటీలను పర్యవేక్షించారు.

వేస్ట్ పికర్స్ సంచార జాతులకు సంక్షేమ పథకాలు అందిస్తాం

విశాలాంధ్ర - చీరాల : వేస్ట్ పికర్స్‌కు సంచార జాతులకు ప్రభుత్వ పరంగా అన్ని సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం అయ్యే విధంగా తగు చర్యలను తీసుకుంటామని,ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించి,ఆధార్ కార్డులు మంజూరు,ఆధార్ కరెక్షన్స్ చేయిస్తామని చీరాల తహసిల్దార్ కే. గోపికృష్ణ అన్నారు.దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులకు, వేస్ట్ పికర్స్ సంచార జాతులకు ముఖాముఖి కార్యక్రమాన్ని చీరాల ఎన్జీవో హోంలో నిర్వహించారు.తహసీల్దార్ గోపి కృష్ణ మాట్లాడుతూ సంచార జాతులు తమ బిడ్డలను చదివించుకోవడం ద్వారా వారికి ఉన్నత భవిష్యత్తును ఇవ్వాలన్నారు. మెప్మా నందు సంచార జాతులకు కూడా పొదుపు సంఘాలను ఏర్పాటు చేయ డం జరుగుతుందని దీనిని వినియోగిం చుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామకృష్ణ,సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉషారాణి,ఎన్జీవోల ప్రతినిధులు దేవిడ్ రాజు, రాజా సాలోమోన్, యేసు రత్నం, బాబురావు, డిబి ఆర్సీ ప్రతినిధులు డి.కోటేశ్వరరావు, వి.భగవాన్, శ్రీలత పాల్గొన్నారు.

విశ్వనరుడు నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విశ్వనరుడు, నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు దళిత సంఘాల జెఏసి ఆధ్వర్యంలో అంబేద్కర్ రామాబాయిల విగ్రహాల వద్ద ఘనంగా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన సాహితీ వేత్తల్లో జాతీయ విప్లవ కవి ధ్రువతారగా గుర్రం జాషువా ప్రముఖులుగా పిలువ బడుతున్నారు.గుర్రం జాషువా జయంతి వేడుకలు సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ గుదే రాజారావు మాట్లాడుతూ గుర్రం జాషువా 28 సెప్టెంబరు 1895న జన్మించారన్నారు. జాషువా ఒక సందర్భ ంలో తన జీవన వివరాలను చెబుతూ, జీవితం నాకు ఏన్నో పాఠాలు నేర్పిందని నా గురువులు ఇద్దరు పేదరికం,కుల మత వివక్ష ఒకటి అన్నారని పేర్కొన్నారు. రాజమండ్రి వద్ద ఒక టూరింగ్ టాకీస్‌లో ఉద్యోగిగా మూకీ సినిమాలకు కథా వాచకుడిగా పని చేశారన్నారు. అంటరాని నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ గుజ్జర్లపూడి చార్వాక మాట్లాడుతూ భావ ప్రకటనకు అవసరం అయిన తగిన భాష లేదని అందుకై పురాణ ఇతిహాసాలను అధ్యయనం చేశారన్నారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు,దళిత ఐక్యవేదిక కన్వీనర్ తురుమెళ్ళ అమ్మేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనగలూరు మాలాద్రి, మాల మహానాడు అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, జిల్లా అధ్యక్షులు మంచాల అందబాబు, బీఎస్పీ నాయకులు ఏపూరి జోసెఫ్ పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-పర్చూరు: స్థానికంగా అక్రమ మద్యం అమ్ముతున్న మహిళ వద్ద నుండి 52 మద్య బాటిళ్ళు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై మాల్యాద్రి తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్న వారి సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు. వీరివెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఖైదీలకు చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : సబ్ జైలులో శిక్ష అను భవిస్తున్న ఖైదీలు న్యాయస్థానాలలో అమలు చేస్తున్న చట్టాలు వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కలిగి ఉండాలని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం సాయంత్రం రేపల్లె సబ్ జైల్‌లో ఖైదీలకు వివిధ చట్టాల అమలు వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థఆధ్వర్యంలో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్, అరెస్టులు, బెయిలు, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందవచ్చు దానికి సంబంధించిన చట్టాలు గురించి ఖైదీలకు వివరించారు. సబ్ జైలును న్యాయ మూర్తి సందర్శించారు. కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ కొండపల్లి శ్రీనివాసరావు, సబ్ జైలు అధికారి టి.వెంకటేశ్వరరావు, జైలు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కవులలో జాషువాది ప్రముఖ స్థానం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రముఖ కవి గుర్రం జాషువా జయంతిని మండల లోని విజయనగర్ కాలనీలో నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో ప్రముఖ స్థానం గుర్రం జాషువా స్వంతం అన్నారు.సామాజిక ప్రయోజనం కోసం రచనలు చేసాడని, కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢా చారాలపై తిరగబడ్డాడని కొనియాడారు.తన కవితల ద్వారా సాంఘిక సమస్యలను ప్రస్తావిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించాడన్నారు.ఎన్ని కష్టాలు ఎదురైనా ధీరత్వంతో ఎదుర్కోవడం ఆయన విజయ సంకేతమని కొనియాడారు. కార్యక్రమంలో దుడ్డు భాస్కరరావు, తేళ్ల సుబ్బారావు, బుడగుంట్ల లక్ష్మీ నరసయ్య, గొర్రెపాటి రవి, దుడ్డు వందనం, లక్ష్మయ్య, పసుమర్తి ఋషికుమార్ పాల్గొన్నారు.

ఎంపీ కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి క్రిష్ణ ప్రసాద్ పార్టీ కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి సందర్భంగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ సతీమణి తెన్నేటి శిరీష ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కవి పితామహుడు,కవి విశారద,నవయుగ కవి చక్రవర్తి, విశ్వ కవి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గుర్రం జాషువా తన బాల్యం నుంచి వివక్షను ఎదుర్కొని భావ కవిత్వాన్ని పక్కకు నెట్టి సామాజిక ప్రయోజనాల కోసం ఎన్నో రచనలను రచించి ఆధునిక తెలుగు కవులలో గొప్ప కవిగా పేరు పొందారన్నారు. కార్యక్రమా నికి నియోజకవర్గం టీడీపీ నాయకులు పఠాన్ రాజేష్, ప్రకాష్, ప్రసాద్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

3న చేనేతకు శాశ్వత రక్షణ అంశంపై సదస్సు

విశాలాంధ్ర - రేపల్లె : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రేపల్లె ఆంధ్రప్రదేశ్ చేనేతకార్మిక సంఘం (ఏఐటీయూ, బాపట్ల జిల్లా ప్రథమ మహాసభ సందర్భ ంగా అక్టోబర్ 3వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా, భట్టిప్రోలులోని కామ్రేడ్ దివి లీలాంబరరావు (రథం సెంటర్)లో గల కామ్రేడ్ బట్టు వీరనారాయణమూర్తి హాలు (రైలుపేట సొసైటీ మగ్గాల షెడ్డు)లో చేనేతకు శాశ్వత రక్షణఅనే అంశంపై సదస్సు జరుగు తోందని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ తెలిపారు.ఈ సదస్సుకు రేపల్లె నియోజకవర్గం పరిధిలో ఉన్న చేనేత కార్మికులందరూ హాజరుకావాలని, ఇసుకపల్లి, పేటేరు, ఓల్డ్ టౌన్, చేనేత కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ సభకు ముఖ్య అతిథులు డి.రమాదేవి ఐద్వా (మహిళా సంఘం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పి.బాల కృష్ణ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (సిఐటియూ), రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నాగేశ్వరరావు, టీడీపీ చేనేత విభాగం రాష్ట్ర నాయకులు, పి.కొండయ్య,జిల్లా వృత్తి సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ కె.శివదుర్గారావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (సిఐటియు),రాష్ట్ర అధ్యక్షులు సత్తెనపల్లి చేనేత సహకార సంఘ మాజీఅధ్యక్షులు, జి.బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (ఏఐటీయూసీ, జిల్లా సమితి నాయకులు, తిరువీధుల ఉదయభాస్కరి, పాల్గొంటున్నారని, చేనేత కార్మికులు, సహకార సంఘాల నాయకులు, సిబ్బంది, పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నూతన ఎంపీడీవోగా కుసుమకుమారి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల నూతన ఎంపీడీవోగా కుసుమకుమారి శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా దర్శి ఎంపీడీవోగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్క రిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తాన న్నారు. గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆమె సూచించారు.

వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పిట్టలవారిపాలెం : వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు గాదె మధుసూదన్‌రెడ్డి ఆదేశాలతో తిరుమల పవిత్రతను శ్రీవారి లడ్డు ప్రసాదం విశిష్టతను టీటీడీ ప్రభ్యాతలను మంట కలిపిన చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని గాదె యువసేన నాయకులు దేగల రవిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బాపట్ల : మండలంలోని కొండుబొట్లపాలెంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో బాపట్ల జనసేన పార్టీ సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని తిరుమలలో శ్రీవారి లడ్డు ప్రసాదంలో జరిగిన అపరాధానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం తెలుపుతూ వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకాలు జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,జనసేన నాయ కులు, విష్ణు మూలకల చంద్ర మోహన్, పడమటి ధర్మారావు, సత్యనారాయణ, బాపట్ల బిజెపి సభ్యులు కొర్ర వెంకటరామకృష్ణ, దమ్మన్నవారిపాలెం సర్పంచ్ జగ్గయ్య, విశ్వ హిందూ పరిషత్ బాపట్ల పట్టణ కార్యదర్శి బండ్రెడ్డి రజనీ,గంట నాగమల్లేశ్వరి, జనసేన వీర మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పోలీసులు ప్రజలు స్నేహ పూర్వకంగా ఉన్నప్పుడే నేరాలు నియంత్రించ బడతా యని ఎస్ఐ టి.అనిల్ కుమార్ అన్నారు. రూరల్ సిఐ ఆదేశాలు మేరకు శని వారం కనగల గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగు తున్న సైబర్ నేరాలు ఇతర ఘటనలపై ప్రజల అప్రమ త్తంగా ఉండాల న్నారు. తమ దృష్టికి వచ్చిన నేరాలను చట్ట వ్యతిరేక కార్యక్రమాలను పోలీసులు దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అవి సత్వరం పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : మార్కాపురం

E.P. No. 18/ 2024 in O.S. No. 55/2017

గోలమారి శంకర రెడ్డి (మృతుడు) అతని వారసులు గోలమారి శివకుమారి మరియు ఇతరులు -- డిక్రీ హోల్డర్లు

Vs.

పంజా ఆశీర్వాద ముఖర్జీ -- జడ్జిమెంట్ డెటారు

నోటీసు

To పంజా ఆశీర్వాద ముఖర్జీ, S/o జాషువ, వయస్సు 65 సం., రిటైర్డ్ ఉద్యోగి, R/o. జగదీశ్వరి థియేటర్ రోడ్డు, మార్కాపురం పట్టణం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వారి పలుమార్లు మీకు నోటీసులు పంపించినను వాటిని తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపుటచే గౌరవనీయ లైన కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఆర్డరు చేసియున్నారు. ఇందు విషయమై మీకు అక్షేపణలు ఉన్నయెడల తేది 04-10-2024 న కోర్టులో ఉదయం 10-00 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనియెడల మీ పరోక్షముచు తీర్మానము చేయ బడును అని ఖండితముగా తెలియజేయుచున్నాము.

హియరింగు తేదీ : 04-10-2024

యు.రవీంద్ర నాథ్
పిటీషనరు తరపు న్యాయవాది

గిరిజనులు ఆదివాసులు సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలో గిరిజన ఆదివాసీల తెగల జాతీయ కమిషనర్ జాతోతు హుస్సేన్ శనివారం ఉదయం గరికిమిట్టలోని గిరిజన సంక్షేమ పాఠశాలను పరిశీలించారు.వారు మాట్లాడుతూ గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ కృషి చేస్తున్నదని చీమకుర్తి మండల కేంద్రంలోని గరికమిట్ట లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న భోజనం మెనూ వివరాలు, వసతి సౌకర్యాలను హెచ్.యం ప్రవీణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వంట గది, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్, విద్యార్థుల నివాస గదులు,తరగతి గదులను సభ్యులు హుస్సేన్ పరిశీలించారు. విద్యార్థులతో మమేకమైన సభ్యులు జాతోతు హుస్సేన్, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు.అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలో అందుతున్న వసతులు,భోజన వసతులు,అందిస్తున్న విద్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేటి పరిస్థితిలో చిన్న పాటి ఉపాధి కలగాలన్న చదువు అవసరమని, ముఖ్యంగా ఆంగ్ల విద్య వచ్చి వుండాలని,విద్యార్థులు తెలుగు భాషతో పాటు ఆంగ్లం, హిందీ భాషలపై పట్టు సాధించాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రోజువారి సిలబస్తో పాటు విద్యార్థులకు కనీస విషయ పరిజ్ఞానం ఉండేలా ఆంగ్ల బోధన పై విద్యార్థులు నైపుణ్యం సాధించేలా ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని, ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్రంలో 9 జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి గిరిజనుల సమస్యలను తెలుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కమిషన్ డైరెక్టర్ పి. కళ్యాణ్ రెడ్డి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జగన్నాథ రావు పాల్గొన్నారు.

దుష్ప్రచారాన్ని ఖండిస్తూ వైసీపీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : తిరుమల లడ్డు ప్రసాదంపై ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, పాపం ప్రక్షాళన కావాలని కోరుతూ, మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వై.యస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి ఆదేశాలతో శనివారం బేస్తవారిపేట వైసీపీ నాయకులు స్థానిక దర్గా కొండపై శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బి. వెంకట రాజయ్య, వైస్ ఎంపీపీ కాజామియా, మండల కన్వీనర్ కొండ రఘునాథరెడ్డి, భాస్కర్ రెడ్డి, టీవీఎస్ శర్మ, ఎంపీటీసీ సురేష్, ఈశ్వర్ రెడ్డి, చిరంజీవి, ఎర్ర మౌలాలి రామకోటి రెడ్డి, శ్రీహరి, శేఖర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి బలవన్మరణం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : అప్పుల బాధ తాళలేక వ్యక్తి బలవన్మరణం చెందిన సంఘటన మండలంలోని మోక్షగుండం గ్రామంలో శనివారం జరిగింది. ఎస్సై రవీంద్రారెడ్డి కథనం మేరకు గ్రామానికి చెందిన మోక్షగుండం సత్యనారాయణ (35) బ్రతుకుదెరువు కోసం కుటుంబంతో సహా బేస్తవారి పేటకు వచ్చి స్థిరపడి అక్కడ ఒక బార్బర్ షాప్ ను నిర్వహిస్తూ జీవనం సాగిస్తుండేవాడు. ఈ నేపథ్యంలో కుటుంబ అవసరాల కోసం కొంతమంది వద్ద అప్పులు చేశాడు. అప్పులు ఇచ్చిన వారు తమ డబ్బులు కట్టమని సత్యనారాయణపై ఒత్తిడి తేవడంతో అప్పుల బాధ తాళలేక గత ఆరు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి మోక్షగుండం జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఓ గృహంలో మద్యంలో పురుగుల మందు కలుపుకొని త్రాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన కొంతమంది పశువులకాపరులు శనివారం జగనన్న కాలనీకి వెళ్ళగా అక్కడ ఓ ఇంటి వద్ద దుర్వాసన రావడం గమనించి అక్కడికి వెళ్లి పరిశీలించగా విగత జీవిగా పడివున్న సత్యనారాయణను చూసి వెంటనే పోలీసులకు సమాచారమందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు.

రేబిస్ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-పర్చూరు: పిచ్చికుక్కల వలన వచ్చే వ్యాధిపై అవగాహన ఉండాలని ఒంగోలు పశు సంవర్ధనశాఖ ఉప సంచా లకులు డాక్టర్ రమేష్ తెలిపారు. ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాల నందు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలను వేశారు. ఆయన మాట్లాడుతూ మనుషులు, పశువులకు కుక్క కరచిన వెంటనే గాయమైన ప్రదేశాన్ని శుభ్రపరచాలని సూచించారు. టీకాలను 3,7,14,28 రోజులలో వేయించాలని తెలిపారు. వీరివెంట పశువైద్యులు డాక్టర్ డి.మాధవి, కారంచేడు, అన్నంభోట్లవారి పాలెం పశువైద్యులు, సిబ్బంది ఉన్నారు.

గుంటి గంగా భవానిలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తాళ్లూరు : తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను, శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాద విశిష్టతను టిటిడి పేరు ప్రఖ్యాతలను వైభవాన్ని కాపాడాలని అందుకు విరుద్ధంగా దుర్బుద్ధితో దుష్ప్రచారానికి దిగిన సీఎం చంద్రబాబు నాయుడు ప్రచారాన్ని ఖడిస్తూ వైసీపీ నాయకత్వం పిలుపు మేరకు తాళ్లూరు మండలంలో శనివారం గుంటి గంగా భవాని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ బాధ్యులు, ప్రజాప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించారు. మండల పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బా రెడ్డి, అధ్యక్షుడు టీవీ సుబ్బా రెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన రెడ్డి, గోళ్ల పాటి మోషే, మాజీ జెడ్పీటీసీ ఎల్ జి వెంకటేశ్వర రెడ్డి, మండల సర్పంచిల సంఘ అధ్యక్షుడు మారం ఇంద్ర సేనా రెడ్డి, గుంటిగంగా భవాని మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, కోఆప్షన్ మెంబర్ కరిముల్లా, మాజీ ఎఎంసీ డైరెక్టర్ గుజ్జుల యోగిరెడ్డి, షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు మృతి

విశాలాంధ్ర-పామూరు : పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు, పంచాయతీ వార్డు మాజీ మెంబర్ జాజం వెంకటేశ్వర్లు శనివారం ఉదయం 10 గంటలకు కన్నుమూశారు. ఆయన గత 20 రోజుల నుండి అనారోగ్యము తో చెన్నైలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆయన మృతి పట్ల కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు,దైదే తిరుపతయ్య, తదితర టిడిపి శ్రేణులు సంతాపం వ్యక్తం చేశారు.

తిరుపతి నారాయణకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలం లోని కోవిలంపాడు పంచా యతీ లోని కోవిలంపాడు గ్రామానికి చెందిన డోలా తిరుపతినారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మండల సీనియర్ నాయకులూ షేక్ నాయబ్ రసూల్ బడే మరియు ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా మరియు ఆ కుటుంబానికి ఇద్దరు కలిసి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కోవిలంపాడు పంచాయతీ టీడీపీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, రావుల సూరి, షేక్ ఖలీల్, రుసుము ఖాజావలీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కోట రామిరెడ్డి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-తాళ్లూరు : మాజీ ఎంపీపీ కోట రామిరెడ్డి సేవలు మరువలేనివి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. తాళ్లూరులో ఎంపీపీ కోట రామిరెడ్డి శనివారం సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బా రెడ్డి, పార్టీ అధ్యక్షుడు టీవీ సుబ్బా రెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన రెడ్డి, గోళ్లపాటి మోషే, సర్పంచిల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనా రెడ్డి, పులి బ్రహ్మా రెడ్డి, సర్పంచి చిమటా సుబ్బారావు, యలమందా రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల గుర్రం జాషువా జయంతి ఉత్సవాలు ఉప్పల పాడు పాఠశాలలో ఘనంగా నిర్వహి ంచారు. పాఠశాల ప్రధానో పాధ్యా యులు సయ్యద్ ఖాజా రహంతుల్లా మాట్లా డుతూ జాషువా రచనలతో సమాజాన్ని మేలుకొలిపారని విద్యార్థులందరూ జాషువా రచనలు చదవాలని తెలిపారు. సామాజిక ప్రయోజనమే లక్ష్యంగా వారి రచనలు కొనసాగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు యల్ ఆంథోనీ, డి పున్నమ్మ, షేక్ నాయబ్ రసూల్, యం రామయ్య, జె యస్ ఆనంద్ బాబు, గ్రామస్తులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బాలాజీకి అభినందనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన ఒంగోలు టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు నూక సాయిని బాలాజీని ఒంగోలు పార్టీ కార్యాలయంలో శనివారం కొనకన మిట్ల మండల టిడిపి నాయకులు, మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బొకే ఇచ్చి, పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కొనకనమిట్ల మండల టిడిపి అధ్యక్షులు ఏం బాబురావు, మాజీ అధ్యక్షులు వరికూటి వెంకట్రామిరెడ్డి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఏదుబాటి వెంకట లక్ష్మీనారాయణ చౌదరి, పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-పీసీపల్లి : మండల కేంద్రంలోని దివాకరపురం ఎంపీపీ పాఠశాల విద్యార్థి ఉండేలా శ్రావణ్ కుమార్ మార్కాపురం నవోదయ పాఠశా లలో సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు సిహెచ్ అరుణ తెలిపారు. ఈ సందర్భ ంగా విద్యార్థిని మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు సంజీవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించి శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని 28 వార్డుల్లో గుర్తించిన ప్రైవేటు ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు.శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నోటీ సులు అందుకున్న యజమానులు తమ ఖాళీ స్థలాలను శుభ్రం చేసుకోవాలని లేకుంటే పురపాలక సంఘం సిబ్బందిచే గాని, జేసీబీ, ప్రొక్లైనర్ యంత్రంతో నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాల్లో దట్టమైన మొక్కలు చెత్తాచెదారం వ్యర్థ పదార్థాలు తొలగించి అందుకు అయిన ఖర్చును సంబం ధిత యజమాని నుండి జరిమానా రూపంలో వసూలు చేయడం జరుగు తుందని కమిషనర్ ఆయా కాళీ స్థలాల యజమానులను హెచ్చరించారు.

ఈవీఎం యంత్రాల త్రైమాసిక పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల : ఈవీఎం యంత్రాల త్రైమాసిక పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదా మును జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి శని వారం పరిశీలించారు. గోదాము వద్ద విధుల్లో ఉన్న పోలీసులను వివరాలను అడిగి తెలుసుకు న్నారు. సీసీకెమెరాలు పని తీరును పరిశీలించి సంబంధిత తనిఖీ దస్త్రంలో ఆయన సంతకం చేశారు.తదుపరి గోదాము తలుపులను పరిశీలించారు. నిబంధనల ప్రకారం గోదాములోని గదులకు సీల్ వేశారా లేదా చూసి పరిశీలిం చారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పటిష్ట భద్రత ఉండాలని ఆయన తెలిపారు.ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,ఆర్డీవో పి.గ్లోరియా, రాజకీయ పార్టీల ప్రతినిధులు మాల్యాద్రి, కోటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు చేయండి

విశాలాంధ్ర - చీరాల : నిత్యం రద్దీగా ఉండే చీరాల మసీద్ సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డును మరమ్మ తులు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. శనివారం దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో గోరంట్ల ఆసుపత్రి ఎదురుగా గల రోడ్డుపైన గుంట వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డుకు పదేపదే మరమ్మతులు చేసిన రోడ్డు బాగుపడలేదని కాంట్రాక్టర్లు తమ స్వలాభం కోసం మరమ్మ త్తులు చేశారు. తప్పు ప్రజల రవాణా వ్యవస్థ గురించి పట్టించుకోలేదన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో గుంట ఏర్పడి వర్షం పడినప్పుడు ప్రమా దాలు జరుగుతున్నాయని,ఈ గుంటలు పూడ్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక కారణాలతోనే మహిళ హత్య

విశాలాంధ్ర - చీరాల : ఆర్థిక కారణాలతో ఒంటరిగా ఉన్న విజయలక్ష్మిని చంపి ఆవిడ ఒంటి పై ఉన్న బంగారం కుమార్ తేజ అమ్ముకున్నారని దీనికి తన గ్రానైట్ షాపులో పని చేసే వ్యక్తి సహకరించారని చీరాల ఒకటవ పట్టణ సీఐ శ్రీనివాసరావు అన్నారు.శనివారం చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఇటీవల హత్యకు గురయిన మహిళ కేసు వివరాలు పోలీసు అధికారులు మీడియాకు వివరించారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒంటరిగా విజిలి పేటలో వుంటున్న తన తల్లి కనపడడంలేదని తమ స్థలం అద్దెకు తీసుకున్న కుమార్ తేజ,అతని షాపులో పని చేస్తున్న రాముపై అనుమానం ఉందని గుర్రప్పుడి వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టా మని విచారణలో భాగంగా కుమార్ తేజకి ఉన్న ఆర్థిక ఇబ్బందులు కొంత మేర తగ్గుతాయని భావించి, అతని షాప్‌లో పనిచేసే రాముకి చెప్పి, తనకి సహకరిస్తే కొంత డబ్బులు ఇస్తానని ఇద్దరు కలిసి తమ మరో స్నేహితుడైన చంద్ర వద్ద విష పదార్థం తెచ్చికూల్ డ్రింక్‌లో కలిపి పథకం ప్రకారం ఆమెకు ఇచ్చారన్నారు. విషం కలిపిన కూల్ డ్రింక్ తాగిన విజయలక్ష్మి చనిపోయిన తరువాత ఆమె ఒంటిపై ఉన్న బంగారు చైనును తీసుకొని బంగారు తాకట్టు దుకాణంలో బంగారం ఇచ్చి రూ. 1,70,000 తీసుకొని అదే కారులో షాపు వద్దకు వచ్చి చనిపోయిన విజయలక్ష్మిని కుమార్ తేజ రాము ఇద్దరం కలసి కారులో ఎక్కించుకొని ముళ్ళ పొదల మధ్య శవాన్ని తగలపెట్టి ఉన్నట్టు వచ్చిన రిపోర్ట్ మేరకు దొనకొండ పోలీసు స్టేషన్లో ఈ నెల 18న కేసు నమోదు అయినట్లు తెలిసిందని, ఈ విషయమై పాశం కుమార్ తేజ, యార్లగడ్డ రాము అను వారు మృతురాలిని చంపి ఆమెపై ఉన్న బంగారం దోచుకోవాలి అనే ఉద్దే శ్యంతోనే, కూల్ డ్రింక్‌లో విషం కలిపి ఇచ్చి హత్య చేశారని చట్టపరంగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మాజీ ముఖ్యమంత్రి,వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, చీరాల వైకాపా ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌ల ఆదేశాల మేరకు స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆ పార్టీ నాయకులు పూజలు చేశారు.గోలి గిరిధర్,శిఖా సురేష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధంగానే నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ బదలాయింపు

- జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : నిషేధిత భూముల జాబితా 22 ఏ నుంచి 22ఇ వరకు జరిగిన భూమి రిజిస్ట్రేషన్, బదలాయింపులన్నీ బాపట్ల జిల్లాలో చట్టబద్ధంగానే సాగాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సీసీఎల్ఏకు తెలిపారు. రాజధాని నుంచి సిసిఎల్ఏ, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.సమావేశానికి హాజరైన కలెక్టర్ జిల్లాలో భూముల పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల క్రయవిక్రయాలు,క్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్లు జరిగాయని కలెక్టర్ చెప్పారు.బాపట్ల జిల్లాలో నిషేధిత భూముల జాబితా నుంచి 6,363 ఎకరాలు తొలగించగా అసైన్డ్ భూములు 818 ఎకరాలు రిజిస్ట్రేషన్ జర్గాగ్గా,25 ఎకరాలు చట్టబద్ధంగానే బదలాయింపులు జరిగాయన్నారు. అలాగే చుక్కల భూమి కింద 1,089 ఎకరాలు తొలగించగా 23 ఎకరాలు చట్టబద్ధంగానే మార్పిడి జరిగాయన్నారు.178 ఎకరాల ల్యాండ్ రికార్డ్స్ చట్ట ప్రకారమే మార్పులు చేసినట్లు వివరించారు.సర్వీస్ ఇనామ్ భూములలో ఎలాంటి మార్పులు జరగలేదని ఆయన తెలిపారు.మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు నియమించి ఒక ప్రాంతానికి సంబంధించిన దస్త్రాలను మరొక ప్రాంతానికి చెందిన వీఆర్వోలతో విచారణ జరిపించామన్నారు.విచారణ పక్కాగా నిర్వహించామని తహసిల్దార్లతో ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నట్లు కలెక్టర్ సిసిఎల్ఏ దృష్టికి తీసుకువెళ్లారు.వీక్షణ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కెఆర్ఆర్‌సి ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి,తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల ఆపమంటే పైకి ఎక్కిస్తాం అంటున్నారు

- ఆర్డీవోకు తెలిపిన వీఆర్వో
- అక్రమ ఇసుక తవ్వకాలు పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని పందిళ్లపల్లి, రామన్నపేట, వేటపాలెం పంచాయితీల పరిధిలో విజయవాడ-చెన్నై రైల్వే లైన్ హద్దులు, మార్జిన్స్ లలో అడ్డగోలుగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్న విషయమై ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేసిన విషయమై శనివారం చీరాల ఆర్డీవో ఆధ్వర్యంలో వేటపాలెం తహసీల్దార్, వీఆర్వోలు, డ్రైనేజీ డిఇ డి సుబ్బారావు, డ్రైనేజీ ఏఈలు, రెవెన్యూ డ్రైనేజీ సిబ్బంది అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. రైల్వే మార్జిన్లు వెంబడి అసైన్డ్, ఏ డబ్ల్యు ల్యాండ్స్ ఎవరెవరి పేరుతో రికార్డులలో నమోదైనది పరిశీలించి వారికి నోటీసులు జారీ చేయమని వేటపాలెం తహసీల్దారును ఆర్డీవో ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాల వలన వేటపాలెం రైల్వే బ్రిడ్జి ప్రక్కన స్ట్రయిట్ కట్ కరకట్టపూర్తిగా నేలమట్టం ఆయన ప్రాంతాన్ని డ్రైనేజీ అధికారులతో కలిసి పరిశీలించిన ఆర్డీఓ, పోలీసు రెవెన్యూ రైల్వే డ్రైనేజీ అధికారులతో జాయింట్ ఆపరేషన్ చేయడం ద్వారా అక్రమ తవ్వకాలను అరికడతామని, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపడతామని ఆర్డీఓ తెలిపారు.గత 30 సంవత్సరాలుగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని పందిళ్ళపల్లి పాతూరు వాళ్ళు అంటే భయమని ట్రాక్టర్లు నేరుగా మనుషుల మీదకు ఎక్కించేస్తారని, మేమేమి చేయగలం సార్ అంటూ ఆర్డీఓ కి స్థానిక విఆర్ఓ తన పరిస్థితిని తెలియజేశారు. వేటపాలెం ప్రాంతంలో ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి గత దశాబ్దాలుగా జరుగుతున్న పరిస్థితి రెవిన్యూ డ్రైనేజీ అధికారులకు తెలుస్తున్నప్పటికీ నిస్సహాయక స్థితిలో ఉండటం వలన ప్రభుత్వ ఆస్తులు, ప్రకృతి వనరులు ఎలా ధ్వంసం అవుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. రాబోయే రోజుల్లోనైనా అక్రమ ఇసుక రవాణాను అరికట్టి ప్రకృతి వనరులు మాయమావకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అభినందనీయం

విశాలాంధ్ర - కొరిశపాడు : మేదరమెట్ల స్థానిక హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో శనివారం సందర్శన సందర్భంగా జిల్లా హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ జానీ భాష మీకు తెలుసా అనే నినాదంతో క్షేత్రస్థాయిలో ఎనిమిది వారాలపాటు ఆరోగ్యశాఖ సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజలకు వ్యాధి నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే విధానంలో స్వచ్ఛంద సంస్థల తీరు అభినందనీయమ న్నారు. హెల్ప్ టిఐ ప్రాజెక్ట్ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని ఆగస్టు 12 నుండి ప్రారంభమైన 8 వారాలు పాటు జరిగే మీకు తెలుసా ఐఐసి అవగాహన కార్యక్రమాలను హెల్ప్ టిఐ అద్దంకి మార్టూరు కొరిశపాడు మండలాలలో చిత్తశుద్ధితో ప్రజాప్రతినిధులతో ప్రభుత్వ సంస్థలతో సమన్వయంతో సంయుక్తంగా ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ ఓఆర్‌డబ్ల్యు కరుణా శ్రావణి మల్లేశ్వరి, కృష్ణవేణి, దుర్గ, ఏఎన్ఎం రాధ, ఎంఈ ఏ.భార్గవ్ పిఈలు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని కీర్తివారిపాలెం గ్రామ పరిధిలో వాహనాలను చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు,ఎస్సై ఎంవి శివకుమార్‌లు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహన చోదకులు అన్ని ధృవ పత్రాలను వెంట ఉంచుకో వాలన్నారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్‌ను ధరించాలన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని ఈపురుపాలెం గ్రామపంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా స్వచ్ఛత మీద విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమ తులను అందిం చారు.విద్యార్థుల చేత స్వచ్ఛత మీద మానవహారం నిర్మింప చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానో పాధ్యాయులు డి.నారాయణ, ఉపాధ్యాయులు భిక్షాలు, రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ కె.యాకోబ్, పి. రత్న కుమార్,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చెట్లను పెంచే బాధ్యత మనందరిది

విశాలాంధ్ర - చీరాల : పర్యావరణ పరిరక్షణ కోసం సీడ్ బాల్ ప్రత్యేక కలెక్షన్ డ్రైవ్ నిర్వహించడం క్లబ్ ప్రతినిధిగా చాల గర్వంగా ఉందని వాసవి క్లబ్ చీరాల అధ్యక్షులు వల్లంపట్ల వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఎన్ ఆర్, పిఎం హైస్కూల్ ప్రాంగణంలో వాసవి క్లబ్ చీరాల,వాసవి క్లబ్ వనిత చీరాల ఆధ్వర్యంలో సీడ్ బాల్ ప్రత్యేక కలెక్షన్ డ్రైవ్‌లో భాగంగా క్లబ్ ప్రతినిధులు విద్యార్థులకు సీడ్ బాల్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ చీరాల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, పలువురు క్లబ్ ప్రతినిధులు సీడ్ బాల్ వలన ప్రయోజనాలు,జీవ వైవిధ్యం సమతుల్యత కోసం సీడ్ బాల్స్ ద్వారా మొక్కలు పెంచడం, మొక్కల యొక్క వాటి అవశ్యకత గురించి విద్యార్థులకు క్షుణంగా వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి తూతిక మల్లికార్జునరావు, కోశాధికారి శ్యాంసుందర రావు, క్లబ్ ఐఈసీ ఆఫీసర్లు కూనాల వెంకట సుదర్శన్, ఊటుకూరి బాల వెంకట సత్యనారాయణ, వాసవి క్లబ్ డిస్టిక్ ఆఫీసర్లు చేబ్రోలు వెంకట సురేష్ బాబు, జోన్ వన్ చైర్మన్ బాలాజీ రామకృష్ణరావు, వాసవి క్లబ్ వనిత-చీరాల అధ్యక్షురాలు దేవిశెట్టి సుకన్య పాల్గొన్నారు.